తనకు కనిపించిన వృద్ధుడే ఫ్రాంజ్ లిట్జ్ అని అర్థం అయింది. క్రమంగా రోజ్ మేరీ నలభై సంవత్సరాల వయస్సుదైంది. అయితే ఆమెకు మ్యూజిక్ కంపోజర్‌గా లండన్‌లో కూడ గుర్తింపు రాలేదు. అటువంటప్పుడు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మ్యూజిక్ కంపోజర్ కావటం దురాశ మాత్రమే.

సడన్‌గా 1964లో ఆమె భర్త మరణించాడు. రోజ్ మేరీకి జీవితం శూన్యమనిపించింది. జీవితం మీద ఆసక్తి తగ్గి పోయింది. సరిగ్గా అదే సమయంలో ఆమె భూత మిత్రులు ఆమెకు సహాయం చెయ్యటానికి రంగంలోకి దిగారు.

అందరి కన్నా ముందు ప్రత్యక్షమయినవాడు 'ఫ్రాంజ్ లిట్జ్'. రోజ్ మేరీ తనకు చిన్నతనంలో కనిపించిన వృద్ధుడిగా అతడ్ని గుర్తించింది.

"అమ్మాయీ! నేను నా మాట నిలబెట్టుకోటానికి వచ్చాను' అన్నాడు ఫ్రాంజ్ లిట్జ్.

ఆ రోజు నుండి అతడు తను సృష్టించిన ప్రసిద్ధమైన ట్యూన్స్, అసంపూర్తి ట్యూన్స్ ఆధారంగా ఆమెలో సంగీత పరిజ్ఞానాన్ని పెంచ సాగాడు.

మొదట్లో లిట్జ్, రోజ్ మేరీ చెయ్యి పట్టుకొని మ్యూజికల్ స్కోర్స్ ఎలా రాయాలో నేర్పించాడు. తన వంతు శిక్షణ పూర్తికాగానే ఫ్రాంజ్ లిట్జ్ అదృశ్యమైపోయాడు. తరువాత మృతిచెందిన ప్రఖ్యాత సంగీత విద్వాంసుల భూతాలు, రోజ్ మేరీకి శిక్షణ నివ్వటానికి ముందు కొచ్చాయి. వీటిల్లో బాధో వెన్, బాచ్, స్టుబెర్ట్, రఖ్మనినోవ్ మొదలైన సంగీతం విద్వాంసుల భూతా లున్నాయి. ప్రపంచానికి తెలియని, క్లిష్టమైన ట్యూన్స్ చోపిన్, స్టుబెర్ట్, బీథోవెన్‌లకు సంబంధించిన వెన్నో ఆమెకు కరతలామలకములయ్యాయి. ఆమెకు శిక్షణ నిచ్చేటప్పుడు బోపిన్ ఆమె వేతులను పియానో కీస్ మీద సరియైన పొజిషన్‌లో ఉంచే వాడు. స్టుబెర్ట్ తను సృష్టించిన ట్యూన్స్‌ను ఆమెకు పాడి వినిపించేవాడు. బోధో వెన్ బాచ్ ఆమెకు ముందు మౌఖికంగా బోధించి, తరు వాత ఆమెచేత నోడేషన్స్ రాయించే వారు. ఈ రకమైన శిక్షణలో రోజ్ మేరీకి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చోపిన్, లిట్జ్ ఆమెకు సాయం చేసేవారు. పాఠాలు నేర్పేటప్పుడు డోర్‌బెల్ మోగటం వంటి ఆటంకాలు ఏర్ప డితే, బోధోవెన్‌కు చాల కోపం వచ్చేది. ఆ సమయంలో అతడు తన మాతృభాషలో 'మైగాడ్' అంటూ అరిచే వాడు.

1964 డిసెంబరులో ఒక చలి రాత్రి...

రోజ్ మేరీ, ఇగార్ స్ట్రావిన్‌స్కీ రచించిన 'లాస్ట్ బ్రీజ్' అనే సంపూర్తి ట్యూన్‌ను పియానో మీద వాయించటం మొదలు పెట్టింది. అది విన్న ఇరుగుపొరుగు వారు రోజ్ మేరీ రికార్డు ప్లేయర్ మీద స్ట్రావిన్ స్కీ రికార్డు పెట్టిందని భావించారు. ఈ విధంగా అచిరకాలంలోనే ప్రముఖ సంగీత విద్వాంసులు తమ జీవితకాలంలో పూర్తి చేయలేకపోయిన ట్యూన్స్ ఎన్నో రోజ్ మేరీ ద్వారా వెలుగులోకి వచ్చాయి. అయితే ఆమెకు సంగీత పాఠాలు చెప్పిన భూమి మీద గురువులు, ఆమెకు కనీసం ఒక్క ట్యూన్ అయినా కరెక్టుగా వాయించగల సామర్థ్యం లేదని అభిప్రాయ పడ్డారు. ఈ వాదనలతో నిమిత్తం లేకుండా, ఆమె గతకాలపు ప్రముఖ విద్వాంసుల "మ్యూజిక్‌లో అందురాలు అనే పేరు తెచ్చు కున్నది. ప్రపంచంలో అనేక దేశాల నుండి సంగీత విద్వాంసులు బాధోవెన్, బాచ్, స్టుబెర్ట్ రఖ్మనినోవ్‌ల ట్యూన్స్‌కు సంబంధించిన సూక్ష్మ మైన విషయాలను నేర్చు కోవటానికి రోజ్ మేరీని ఆశ్రయించ సాగారు. ఆమె విమర్శకులు సైతం, ఆమె ట్యూన్స్ గతించిన ప్రముఖ విద్వాంసుల ట్యూన్స్‌ను అన్నివిధాల పోలి ఉన్నాయని ఏకాభిప్రాయానికి వచ్చారు.

రోజ్ మేరీ శత్రువుల సమక్షంలో, ఆమె ప్రజలను మోసం చేస్తున్నది లేనిది తేల్చటానికి ఒక ఇన్వెస్టిగేషన్ జరపబడింది. రోజ్ మేరీ నిర్భయంగా భూత గురువులు తనకు శిక్షణను ఇచ్చారని అందరి ముందు చాటి చెప్పింది. ఆమెను పరీక్షించిన మనస్తత్వ శాస్త్రవేత్తలు సైతం ఆమె నిజాన్ని చెపుతున్నదని నిర్ధారించారు.

— మహోవాది హనుమంతరాయలు.

# ఎదురుచూపు

ఆ రోజు మే నెల 20వ తారీఖు. సమయం ఉదయం 12 గంటలు. మిట్ట మధ్యాహ్నం ఎండాకాలం కావటంవల్ల సూర్యుడు తన ప్రతాపాన్ని చూపెడుతున్నాడు. అంతటి ఎండను కూడా లెక్క చేయకుండా అతను ఆమె రాకకోసం ఆ చౌరస్తా దగ్గర ఎదురు చూస్తూ నిల్చున్నాడు. ఆమె రాలేదు. అతను నిరుత్సాహపడలేదు. ఆమె వస్తుందనే ధీమా అతనికుంది. అదే అతనికి కొండంత బలాన్నిస్తోంది. సమయం ఎవరికోసం ఆగదన్నట్లుగా పరుగులు తీస్తూనే వుంది. అతను ఎదురుచూడ్డం ఆపలేదు. ఎండకు తోడు వడగాలులు వీస్తున్నాయి. ప్రజలందరూ ఈ ఎండను మేము భరించలేమన్నట్లుగా ఇండ్లలోంచి బయటకు రావటం లేదు. ఒకటీ, అరా బస్సులూ, లారీలు పోతున్నాయి. రిక్షావాళ్ళు బాడిగలు దొరకక రిక్షాల్లోనే చతికిలబడ్డారు. అతను పట్టువదలని విక్రమార్కునిలా ఆమె రాక కొరకు ఎదురుచూస్తూనేయున్నాడు. రెప్పవాలిస్తే ఎక్కడ ఆమె ముగ్ధ మోహనరూపం క్షణకా

మినీకథ

లం కనుమరుగైతుందేమోనని అతని ఆత్రుత! ఆమె జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ అతను ఎదురు చూస్తున్నాడు.

అతనికి తెలుసు ఆమె తప్పకుండా వస్తుందని. జనం ఎవరికి వారు ఇళ్ళు కెళ్ళి నిద్రకు ఉపక్రమించారు. గూర్ఖాలు విధి నిర్వహణలోకి వచ్చేరు. ఆమె రాలేదు. అతను ఎదురుచూడ్డం ఆపలేదు. తెల్లవారింది. ఏవో కదలికలు. అవును ఆమె తన మనుషులతో వస్తుంది. అతని ఆనందానికి అవధులు లేవు. అవేమీ బయటకు కనిపించకుండా అతను ఆమె వేపే చూస్తున్నాడు. ఆమె చేతిలో బరువైన పూలదండ. దగ్గరకు వచ్చింది. అతని మెడలో ఆమె పూలహారం వేసింది. జనం చప్పట్లతో ఆ ప్రాంతం మారుమోగింది. ఆమెకు దుఃఖంతో కనులు అశ్రువయవాలయినాయి. ఆమె సోనియా! అతను రాజీవ్! పూల జల్లులతో రాజీవ్ విగ్రహం నిండి పోయింది.

*(మే 21న రాజీవుని ప్రథమ వర్ధంతి సందర్భముగా వ్రాయబడినది)*

— జూలూరి మల్లిఖార్జునరావు.